


కృష్ణ సమర్పించు
పద్మావతీ ఫిలింస్
రాబర్ట్
రామ్ రహీమ్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
విజయనిర్మల
సంగీతం: చక్రవర్తి
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత ఉప్పలపాటి సూర్యనారాయణబాబు
ఈశ్వర్
నవయుగ

నటీనటులు :

కృష్ణ, రజనీకాంత్, చంద్రమోహన్, జగ్గయ్య, కాంతారావు,
అల్లు రామలింగయ్య, పి. జె. శర్మ, యూసఫ్‌ఖాన్ (బొంబాయి)
త్యాగరాజు, ప్రసాద్‌బాబు, రాఘవేంద్రరావు

నటీమణులు :

శ్రీదేవి, సునీత, ఫటాఫట్ జయలక్ష్మి, అంజలీదేవి, హలం మొ॥వారు

వెల : 25 పైసలు

స్వతంత్ర, విజయవాడ-520004.

కథా సంగ్రహం

జగదీష్ ఒక డ్రయివరు. అతను, అతని భార్య, ముగ్గురు పిల్లలతో ముచ్చటగా సంతోషమైన సంసార జీవనాన్ని సాగిస్తున్నాడు. తన యజమాని కన్నింగ్స్ దగ్గర బాధ్యతగా విశ్వాసపాత్రమైన వ్యక్తిగా వుండేవాడు. ఒకసారి కన్నింగ్స్ యాక్సిడెంట్ చేసి, జగదీష్‌ని ఆ నేరం తనమీద వేసుకోమని ప్రాధేయపడ్తాడు. తాను జగదీష్ సంసారానికి నెలనెలా ఖర్చులు భరిస్తానని మాట ఇస్తాడు. విశ్వాసపాత్రుడైన జగదీష్ జైలు కెళ్తాడు. జైలు నుండి విడుదలై వచ్చిన జగదీష్ తన కుటుంబం చీకటిలో నిండిపోయి వుండటం గమనిస్తాడు. ఒకవైపు భార్య టీబీతో మంచాన పడి వున్నది. మరోవైపున దరిద్రం తాండవిస్తోంది. సహాయంకోసం తన యజమాని అయినటువంటి కన్నింగ్స్ వద్దకు వెళ్తాడు. కన్నింగ్స్ సహాయం చేయకపోగా, జగదీష్‌ని అవమానిస్తాడు. ఆవేశంతో జగదీష్ కన్నింగ్స్‌ని పిస్టల్‌తో కాల్చి అతని కారులోనే పారిపోతాడు.

ఇక్కడ జగదీష్ భార్య ఒక చీటీ తన పిల్లల చేతిలోవుంచి, ఆత్మహత్య చేసుకోవటానికి బయలుదేరుతుంది. కాని విధివశాన ఆమె చూపు పోతుంది. అక్కడ జగదీష్ తన ముగ్గురు పిల్లలను తీసుకుని బయలుదేరుతాడు. వాళ్ళను ఒక పార్కులో కూర్చోబెట్టి తాను ముందుకు సాగుతాడు. కారు

ఒక దుర్ఘటనలో చిక్కుకుంటుంది. పెద్ద కొడుకు ఒక జీపు క్రింద పడగా పోలీసు ఆఫీసర్ అతనిని తీసుకుపోతాడు. రెండవవాడు ఒక చర్చిలో ఫాదర్ దగ్గర దత్తపుత్రుడుగా పెరుగుతాడు. చిన్నవాడు ఒక ముస్లిమ్ కుటుంబంలో పెరుగుతాడు. ఇలా జగదీష్ కుటుంబం విచ్ఛిన్నమవుతుంది. సంవత్సరాలు గడుస్తాయి.

జగదీష్ ఒక లక్షాధికారి అవుతాడు. పెద్దవాడు రామ్ బాధ్యతగల పోలీస్ ఆఫీసర్ అవుతాడు. రెండవవాడు రాబర్ట్, మూడవవాడు రహీంగా పెరుగుతారు.

కన్నింగ్స్ కూతురు రోజీని జగదీష్ అపహరించి పెంచి, పై చదువులకు లండన్ పంపుతాడు. ఆమె తిరిగి వస్తుంది. ఆమెను రాబర్ట్ ప్రేమిస్తాడు.

రహీం మంచి కవ్వాలీ పాటగాడు అవుతాడు. అతను రజియా అను అమ్మాయిని ప్రేమిస్తాడు. రామ్ బాధ్యత గల పోలీస్ ఆఫీసర్‌గా పిక్ పాకెట్ చేసే ఒక అమ్మాయిని నరకపు జీవితాన్నించి తప్పించి మంచి మార్గంలో పెడ్తాడు.

ముగ్గురూ కలుసుకుంటారు. కాని వారి వివరాలు వారికే తెలియవు. కన్నింగ్స్ మరలా ధనవంతుడవుతాడు. చిన్నతనంలో జగదీష్ ఎత్తుకుపోయిన తన కూతుర్ని రోజీని కలుసుకోవటానికి కన్నింగ్స్ తహతహ లాడుతుంటాడు. అన్ని చోట్ల వెతుకుతుంటాడు. రోజీ అతనికి దొరికిన సమయంలో పరిస్థితుల ప్రోద్బలంవల్ల రోజీని తన

పార్టనర్ అయినటువంటి జేమ్స్‌తో పరిణయం చేయవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ఇక్కడ ఫాదర్ హత్య చేయబడిన సందర్భంలో రాబర్ట్ తన తండ్రి అయినటువంటి జగదీష్‌ను గుర్తుపడతాడు. పువ్వులమ్ముకుని జీవనం సాగిస్తున్న జగదీష్ పత్ని తన కొడుకు రహీంను గుర్తుపడుతుంది.

ఇక్కడ రోజీ పెళ్ళి జరగబోయే సమయంలో రామ్ రాబర్ట్ రహీం మూడు వేషాలలో కన్నింగ్స్‌ని, అతని ముఠాని పోలీసులకు అప్పగిస్తారు. జగదీష్ తాను చేసిన తప్పుకు శిక్ష అనుభవించి తన భార్య పిల్లలను తిరిగి కలుసుకుంటాడు.



పాట నెం. - 1

రచన : శ్రీ ఆత్రేయ
పాడినవారు : చక్రవర్తి

అమ్మంటే అమ్మ - ఈ
అనంత సృష్టికామె అసలు బ్రహ్మ
రక్తాన్ని అర్పించి ప్రాణాన్ని పూరించి
చేస్తుంది నీ బొమ్మ

మరణాన్ని - ఎదిరించి
మరోసారి - జన్మించి
ఇస్తుంది - నీకు జన్మ
ధనం పోసి కొనలేము
రుణం తీర్చుకోలేము అందుకే అమ్మా
విధి ఆడే ఆటల్లో
విడిపోయే బ్రతుకుల్లో
మిగిలేదే మమకారం
మిగులుండే మమతల్ని
తెగిపోనీ బంధాన్ని
కలిపేదే తల్లి రక్తం
తనకు కన్ను నీవైతే
నీకు రెప్ప తానౌతుంది అందుకే అమ్మా

పాట నెం. 2

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

సాకి : మనసైన సొగసుపైన మధువే కురిపించనా
మధువే కురిపించనా - వలచే నెలవంక వంత
గులాబీ విసిరేయనా

పల్లవి : చిలకుందీ చిలక
ముసుగున్న చిలక ఆ చిలకమ్మ ముసుగును
తొలిగించకుంటే నేను రహీమును కానేకాను

1 చరణం : ఏ వైపు చూసినా నేను
ఎన్నో చూపులు నా వైపు
మాట వినని నా చూపు
దూకుతోంది మరోవైపు
అం కలల్లో కదిలే యువరాణి
కళలు విరజిమ్మే విరిబోణి
నిన్ను తొలిసారి చూశాను

ప్రేమ గీతాలు రాశాను
ఇంక నిన్ను ఇంక నిన్ను
మేలి ముసుగు మేలి ముసుగు వుంచలేను
లోకానికి బయపడకే బాల
లోగుట్టు తెలుసుకోవే బేల
అరె ఒక్క సారైన నీ మోము చూపించు
నీ సొగసు గుప్పించు - లేకుంటే నీ పేరు
పదిమందిలో చెప్పి మన గాథ ముడి విప్పి
వలపంటే ఏమో ఎరిగించకుంటే
ఆః .... చిలకమ్మ ముసుగును తొలగించుకుంటే
హే . హే.. హే.. నీవు రహీమువు కానేకావు

కోరస్

చరణం : అల్లా దయవల్ల ఆ మోము కనిపించే సుబానల్లా
ఈః వాలు కళ్ళలోన ఇంకా తొలిసిగ్గులేనా
ఇటేమో గుండె గుబులాయె
అటేమో సిగ్గు తెరలాయె
విషాదం కమ్మిందొక కంట
వినోదం చిమ్మిందొక కంట
ఆ.... బాపురే ఏమి ప్రియురాళ్ళు
జాలి కనరాని గుండ్రాళ్ళు
మొదట వగలొలక పోస్తారు
పిదప సెగలార పోస్తారు
చెలీ వున్న మాటంటే నువ్వులికి పడతావు
చురుకెత్తి నీ మోము తెరలోన దాస్తావు
నీ వయసు నిప్పైతె నా వలపు జల్లై
అలకల మంటలు చల్లార్చకుంటే
నీవు రహీమువు కానేకావు ॥చిలకుంది॥

పాట నెం. 3

పాడినవారు : రచన :
యస్. పి. బాలసుబ్రహ్మణ్యం సి. నారాయణ రెడ్డి
పి. సుశీల సంగీతం : చక్రవర్తి

అతడు : ఒక్కసారి ముద్దుపెట్టుకో – వుండలేను
చేయి పట్టుకో
మెత్తగా మెల్లిగా – మేనిలో జిల్ జిల్లుగా
ఆమె : ఒక్కసారి ముద్దుపెట్టుకో – వుండలేను
చేయి పట్టుకో
కొత్త, కొంటెగా, గుండెలో ఝుల్ ఝుల్లుగా

చరణం :

అతను : ఎంతలో ఎంతగా ఎదిగినావే అమ్మడూ, మొగ్గవో
పువ్వవో చెప్పుమరి ఇప్పుడు చెప్పవేమరిప్పుడు
ఆమె : నువు చూస్తే సిగ్గువేస్తే, పువ్వునైనా మొగ్గనే
నీ ముందుంటే ముద్దంటే మొగ్గనైనా పువ్వునే....
॥ఒక్కసారి॥

చరణం :

ఆమె : అంతగా చూడకు – వింతగా వున్నది –
మెరుపులా కొంక
పురకలేస్తూ వున్నది
అతను : పురక వేస్తే పరవశిస్తే ఒదిగిపోనా సందిట–
గాలికైనా చోటులేదు కరిగే మన కౌగిట ॥ఒక్కసారి॥

పాట నెం. 4

పాడినవారు : రచన :
మాధవపెద్ది రమేష్. ఆరుద్ర.

పల్లవి : మైనేమ్ ఈజ్ రాబర్ట్ గంజాల్విజ్
ఐకమ్ ఫ్రమ్ లౌల్లీ పేరడైజ్

ఎవరైనా అమ్మాయి మా ఇంటికి రావాలంటె
వలపుల పేట షోకుల వీధి
డోరు నెం. 420 చార్ సౌబీస్
దట్స్ మై ఎడ్రస్

చరణం: 1 ముద్దొచ్చే అందాలు మురిపించే మోహాలు
ఇద్దరిలో వున్నాయి ఈనాడే కలిశాయి
నన్నే నన్నే చూడు కుదిరే ఈడూ – జోడూ
నాతో కలిసి ఆడు నా గుండెల్లో బాజాలు–మోగించు
వన్నెలులు చూసి చూసి తిన్నగ వచ్చెయ్
డోర్ నెంబరు 420 చార్ సౌబీస్
ఎక్స్ క్యూజ్ మీ ప్లీజ్

చరణం: 2 ప్రేమిస్తే వస్తాయి ఎన్నెన్నో కష్టాలు
నిజమయిన ప్రేమయితే పండేను స్వప్నాలు
వుందా వుందా వలపు మనసూ మనసూ కలుపూ
మనదే మనదే గెలుపు
నా కళ్ళలో కాపురమే వుంటావా
నీది నాది ఒకటే ఇల్లు
డోర్ నెంబరు 420 చార్ సౌబీస్
ఎక్స్ క్యూజ్ మీ ప్లీజ్

పాట నెం. 5

పాడినవారు :
యస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
సుశీల, ఆనంద్, శైలజ.

రచన :
శ్రీ వేటూరి.

పల్లవి : ఒక అమ్మాయి – ఒక అబ్బాయి
కలిసీ మెలిసీ కౌగిట బిగిసే బంధాలలో

ఆమె : కురిసిందీ । పదే పదే పదు చంధంలో
తొలకరి చినుకుల చిటపటలాడే జడివాన ।।

చరణం :

అతడు : కనులు దాటే కబురు వింటే
మనసు దాటే మనసు వింటే

ఆమె : తలుచుకుంటె పులకరింత
కలుసుకుంటే కౌగిలింత

అతడు : నీలో కొత్త మెరుపే మెరిసి నాలో ఉరుమై
ఒకటై కలిసి పొమ్మంటే

ఆమె : ఎదా ఎదా ఉండి ఉండి ఝుమ్మంటుంటే
ఆ చలి చలి పిడుగుల సరిగమలేవో వింటుంటే

చరణం 2: వలపు వీణ పిలవసాగే

అతడు : వయసు వయసు కలవసాగే

ఆమె : నిదర రాక రేయి పగలై
నీవు రాక తిపి సెగలై

అతడు : ఏదో కొత్త బంధం కలిసి నువ్వూ నేనూ
మనమై ఏక మవుతుంటే

ఆమె : హాఁ అదే అదే అందమైన గొడవౌవుతుంటే

అతడు : ఈ మురిసిన పెదవుల ముసి ముసి – నవ్వులు
చూస్తుంటే

చరణం 3: నవ్వు చాలు నాకు రశీదు

అతడు : మనసు చాలు మక్కా మసీదు

ఆమె : చాలు చాలు నీ నమాజు
సరసమాడే సందె మోజు

అతడు : ఇలవంక దిగి వచ్చే నెలవంక
నీవింక రావాలి నా వంక

ఆమె : కని విని ఎరుగని కమ్మని – కథ వింటుంటే
నీఅల్ల వలపుల ఆవిరి సెగలను–నెలవింక ॥పల్లవి॥

పాట నెం. 6

పాడినవారు : యస్.పి. బాలసుబ్రహ్మణ్యం బృందం

రచన : సి. నారాయణ రెడ్డి

పల్లవి : సాయిబాబా !
ఓ సాయిబాబా ! షిర్డీ సాయిబాబా ! ఈ
ఇలలో మరో పేర వెలసిన దేవా !

అను పల్లవి: కన్నీళ్ళు దాచీ ! కడకొంగు సాచీ
వచ్చాము దేవా! కరుణించ రావా ! ॥సాయిబాబా॥

చరణం1 : మొక్కెదమో సాయిదేవా
ముక్తికి నీవే త్రోవ
పిన్నలనూ లాలించేవు
పెద్దలను పాలించావు
అందరి మొర విని ! అండగ నిలిచీ
అభయము నొసగి ! నడిపించేవు !
భక్తుల రిక్తుల దీనుల హీనుల
బాధలు తొలగించేవు !
"బాబా" అని నోరారగ పిలిచిన
బాబూ అని పలికేవు!
సాయిదేవా! కావ రావా!
ఏ మతమైనా ఏ కులమైనా
కాపాడు బాబా! మా పాలిదేవా ! ॥సాయిబాబా॥

చరణం2 : ప్రతి బాటా షిర్డీ వైపే
ప్రతిచోటా నీ రూపే
ఊరూరా నీ మందిరమే
ఇంటింటా నీ వందనమే
ఆర్తుల చేసే ప్రార్థనలన్నీ
అన్నివేళలా ఆలించేవు

చెదరిన బ్రతుకుల చివరికి కలిపే
చిన్మయమూర్తివి నీవే
ఆరిన దివ్వెల చీకటి గుండెల
ఆశాజ్యోతివి నీవే!
సాయిదేవా! కావరావా!
ఓ దేవా శరణం! నీ దివ్య చరణం
ఎంతెంత మధురం! నీ నామ స్మరణం

కోరస్ : సాయిబాబా – ఓ సాయిబాబా
షిర్డీ సాయిబాబా – సాయిబాబా

పాట నెం. 7

పాడినవారు : రచన :
యస్.పి. బాలసుబ్రహ్మణ్యం సుశీల సాహితి

పల్లవి :

అతడు : లక లక లక లక చెంచుక
తక తక తక తక దంచుక
ఊరు చేరింది ఊర పిచ్చుక
మహాజోరు చేసింది కన్నెపిచ్చుక

ఆమె : లక లక లక లక చెంచుక
తక తక తక తక దంచుక
పంట చూసింది కొంటె గోరింక
నా జంటకొచ్చింది పెడి గోరింక

చరణం : 1

అతడు : ఎగిరి.... ఏటికెగిరి
మునిగి.... నీట మునిగి
ఒళ్ళంత కస్తూరె....వయసంత ముస్తాబె
పెందలాడే సందెకాడే
అంబరాల ఎగిరొచ్చావా
ఈ సంబరానికే దిగి వచ్చావా

ఆమె : చూసి.... దారి కాచి

వేసి.... కన్ను వేసి

నూనూగు మీసంతో....

నీకైన వేషంతో

సరదాగ దొరలాగ

పండగపూట చూసుకున్నావా

నీ పట్టపు రాణిని చేరుకున్నావా ॥లక లక॥

చరణం : 2

ఆమె : ఎగిరి.... తోటకెగిరి

వెదికి.... చోటు వెదికి

బూరుగ చెట్టెక్కి.... నేరుగ వచ్చేసి

రాజుగారి రాక కోసం

బొంతలెన్నో నేసుంచాను

పాల పుంతలన్నీ పక్కేశాను

అతడు : చూసి.... నిన్ను చూసి

చేరి.... చెంతచేరి

పరువాల పురువాలు.... అందాల దవనాలు

గూటిలోన గుట్టుగాను

దాచినావని తెలుసుకున్నాను

అవి దక్కించుకోవాలని కలుసుకున్నాను

॥ లక లక ॥

పాట నెం. 8

పాడినవారు : రచన :

బాలసుబ్రహ్మణ్యం, ఆనంద్, రమేష్ శ్రీసి.నారాయణరెడ్డి

పల్లవి : ముగ్గురు కలిసీ ఒకటై నిలిచీ

ముందుకు దూకారంటే ఆ

శక్తులు మూడూ ఎవరనిఅంటే

రాం రాబర్ట్ రహీం

చరణం: 1 మా రూపం వేరైనా మా రక్తం ఒకటేరా
పెళ్ళి గడియ ముంచుకొచ్చింది ! ఇక
పిల్లను రప్పించాలిరా ! తుళ్ళిపడకురా పెళ్ళికొడకా
తాళం మేళం బాగా కుదిరింది- ఇక
తూతూ మంత్రం చదివించాలిరా !
పెట్టిన లగ్నం - పట్టిన భరతం
గుర్తుగ మిగలాలంటే - ఈ
శక్తులు మూడు కలిశాయంటే
రాం - రాబర్ట్ - రహీం

చరణం ; 2
నేనంటే నేనేలే - మేమంటే మేమేలే
ఇంత మంచి తరుణంలో - దిగు
లెందుకె పైడిబొమ్మా-గుర్తించవె ననుగున్నమ్మా
ఒలికిన నీ నవ్వులే - ఏ
వెలలేని రతనాలమ్మా
తీరని కలలూ ! ఈ రోజే తీయ
తీయగ పండాలంటే - ఈ
శక్తులు మూడూ కలిశాయంటే
రాం - రాబర్ట్ - రహీం

సాంకేతిక నిపుణులు

కథ : శ్రీమతి జె. ఎం. దేశాయ్

మాటలు : త్రిపురనేని మహారథి

పాటలు : ఆచార్య ఆత్రేయ, సి. నారాయణరెడ్డి. ఆరుద్ర, సాహితి.

సంగీతం : చక్రవర్తి

నేపథ్య గానం : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఆనంద్, సుశీల, శైలజ మరియు చక్రవర్తి

కళ : కె. రామలింగేశ్వరరావు

దుస్తులు : ఎం. కృష్ణ

స్టంట్స్ : రాఘవులు & పార్టీ

నృత్యాలు : శ్రీనివాస్

ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ : ఆర్. పద్మనాభం యస్. భావనారాయణ

ప్రెస్ రిలేషన్స్ : **విజయశశి**

స్టూడియోలు : వాహిని, ఏ. వి. యం.

అవుట్ డోర్ యూనిట్ : శారదా ఎంటర్ ప్రైజెస్

స్టిల్స్ : టి. శ్యామలరావు

పబ్లిసిటీ డిజైన్స్ : ఈశ్వర్

పబ్లిసిటీ ఇన్ ఛార్జి : మోహన్ కుమార్

ప్రాసెసింగ్ & ప్రింటింగ్ : జెమినీ కలర్ లేబరేటరీ

ఛీఫ్ అసోసియేట్ డైరెక్టర్ : కంచర్ల పూర్ణచంద్రరావు

కూర్పు : ఆదుర్తి హరినాథ్

డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : పుష్పాల గోపీకృష్ణ

స్క్రీన్ ప్లే - దర్శకత్వం :

విజయనిర్మల

నిర్మాత :

ఉప్పలపాటి సూర్యనారాయణబాబు

నవయుగ



కృష్ణ సమర్పించు
పద్మావతీ ఫిలింస్
రాబర్ట్ రామ్ రహీమ్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం విజయనిర్మల
సంగీతం చక్రవర్తి
నిర్మాత ఉప్పలపాటి సూర్యనారాయణబాబు
నవయుగ